భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

7, అక్టోబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

అమెజాన్ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లపై బిగ్ ఆఫర్లు



భారత్ సమాచార్, డిజిటల్: కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలని ఎదురుచూస్తున్న వారికి అమెజాన్ అదిరిపోయే ఆఫర్లతో ముందుకొచ్చింది. అమెజాన్ నిర్వహించే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ సేల్‌లో బడ్జెట్ ఫోన్ల నుంచి ప్రీమియం ఫ్లాగ్‌షిప్ మోడళ్ల వరకు పలు డివైజ్‌లపై ప్రత్యేక డీల్స్ అందుబాటులోకి రానున్నాయి.

ఫ్లాగ్‌షిప్ ఫోన్‌పై భారీ తగ్గింపు

సేల్‌లో అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లలో శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 అల్ట్రా ఒకటిగా నిలవనుంది. కూపన్ ఆఫర్‌ను కలుపుకుంటే ఈ ఫోన్‌ను రూ.84,999 ప్రారంభ ఎఫెక్టివ్ ధరకు కొనుగోలు చేయవచ్చు. అంతేకాకుండా గరిష్ఠంగా 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. భారత్‌లో ఈ ఫ్లాగ్‌షిప్ ఫోన్‌ను శామ్‌సంగ్ రూ.1,29,999 ప్రారంభ ధరతో విడుదల చేసింది.

మరోవైపు ఐఫోన్ 16ను అన్ని ఆఫర్లను కలిపి రూ.71,999 ధరకు అమెజాన్ జాబితా చేసింది. దీంతో ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఈ సేల్‌లో మంచి డీల్ లభించే అవకాశం ఉంది.

రూ.42,999 నుంచి ప్రీమియం మోడళ్లు

మధ్యతరహా నుంచి ప్రీమియం సెగ్మెంట్‌లోనూ పలు ఫోన్లపై తగ్గింపులు ప్రకటించారు. వన్‌ప్లస్ నార్డ్ 6 రూ.42,999 ధరకు అందుబాటులో ఉండగా, ఐకూ 15ఆర్ రూ.46,499 ఎఫెక్టివ్ ధరకు లభించనుంది. ఇక షియోమి 17 ధరను రూ.59,999కు తగ్గించారు.

బడ్జెట్‌లోనూ ప్రత్యేక ఆఫర్లు

తక్కువ బడ్జెట్‌లో కొత్త ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి కూడా అమెజాన్ సేల్‌లో పలు ఎంపికలు ఉన్నాయి. ఐకూ జెడ్11ఎక్స్ఏ రూ.24,999కు, రెడ్‌మి 15సి 5జి ప్రైమ్ రూ.15,999కు అందుబాటులోకి రానున్నాయి. దీంతో వేర్వేరు ధరల పరిధిలో ఫోన్ కోసం చూస్తున్న వారికి ఈ సేల్‌లో మరిన్ని ఆప్షన్లు లభించనున్నాయి.

ఎక్స్ఛేంజ్‌తో రూ.70 వేల వరకు ఆదా

స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులకు కేవలం ధర తగ్గింపుతోనే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా అందనున్నాయి. పాత ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ.70,000 వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంది.

ఎంపిక చేసిన ఫోన్లపై రూ.7,500 వరకు కూపన్ డిస్కౌంట్ లభిస్తుంది. నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం నెలకు రూ.2,944 నుంచి ప్రారంభమవుతుంది.

ఎస్‌బీఐ కార్డులతో మరో 10 శాతం తగ్గింపు

ఇక ఎస్‌బీఐ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే అర్హత కలిగిన లావాదేవీలపై అదనంగా 10 శాతం తక్షణ డిస్కౌంట్ కూడా వర్తించనుంది. మొత్తంగా చూస్తే డిస్కౌంట్లు, కూపన్లు, ఎక్స్ఛేంజ్ బెనిఫిట్స్, ఈఎంఐ, బ్యాంక్ ఆఫర్లను కలిపి కొత్త ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌లో పలు ఆకర్షణీయమైన డీల్స్ అందుబాటులోకి రానున్నాయి.

© 2026 Bharath Samachar